# అన్యుల కొరకు దేవుడు విశ్వాస ద్వారమును తెరచుట

## (God Opens the Door of Faith for the Gentiles)

**అపొస్తలుల కార్యములు 9:32-12:24**

| యేసు అన్యులను పిలచుట ప్రారంభించగా మన మనస్సులో ఉంచు కొనవలసిన విషయాలు. | పరిశుద్ధాత్మ భూమిమీద ఉన్న ప్రజల కొరకు పరలోకము నుండి దేవుడు, యేసు ఇచ్చు ఆజ్ఞలను నెరవేరుస్తున్నాడు. | యెరూషలేము వెలుపల సంఘము. |
|---|---|---|
| ప్రభువు తన సువార్త ప్రణాళికలో రెండవదశలో ఉన్నాడు. 1:8 | అపొస్తలులు పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందిరి. 1:5; 2:4. ఇతరులు నింప బడ్డారు. 6:3 | యెరూషలేము వెలుపల సంఘము. |
| యేసు దేవుని కుడిపార్శ్వమున ఉండి పరిపాలిస్తున్నాడు 2:36; 7:56. | అద్భుత కార్యాలు, స్వస్థతలు, అపవిత్రాత్మ లను వెళ్ళగొట్టుట. 5:12-16 | నపుంసకుడు క్రైస్తవుడుగా ఐతియొపియకు వెళ్ళినాడు. 8:39 |
| అబ్రాహాము, మోషే, దావీదులతో చేసిన వాగ్దా నములను దేవుడు నేరవే రుస్తున్నాడు 2:16, 34; 3:22-26.<br>యూదా నాయకులు యేసును అధిపతి రక్షకుడిగా తిరస్కరించారు.<br>వారు అపొస్తలులను కొరడాలతో కొట్టించారు. 5:40 | దూతలు, పరిశుద్ధాత్మ ఫిలిప్పును నడిపించారు 8:26,39. భాష సమస్యలు తీసివేయ బడినవి 2:6-8. సందేశ మివ్వబడినది. 4:8 నూతనజన్మ క్రమములో వారి పాపములు తీసివేయబడిన విశ్వాసులు, విశ్వాస పూరితమైన విధేయతలో నిలిచియ్యుంట్లయితే, పరిశు | పౌలు దమస్కుకు వచ్చే సరికే అక్కడ అననీయ అను క్రైస్తవుడు ఉన్నాడు. 9:10<br>పెంతెకొస్తునాడు పేతురు, అపొస్తలులు యేసును బోధించుట అనేక దేశాల యూదులు విన్నారు 2:5 నుండి.<br>వారు చెదిరి పోకముందు అనేకులు మార్పు |

| | | |
|---|---|---|
| స్తెఫనును రాళ్ళతో కొట్టి చంపారు. 7:57-59<br>శిష్యులు జైలులో పెట్టబడ్డారు. 8:3<br>ఇంకా యెరూషలేములో రక్షణ పొందిన వారి సంఖ్య వేల కొలదిగా పెరుగుతుంది. 6:7<br>యూదయ, గలిలయ సమరయలో కూడ విస్తరించినది. 9:31 | ద్ధాత్మ సహవాసము కలిగియుంటారు. 2:38,39; 4:31; 5:32 చూడండి.<br>పరిశుద్ధాత్మతో ఇద్దరు అబద్ధమాడిరి. వారిద్దరు వేంటనే మరణించారు. 5:1-11<br>ఒకరు అపొస్తలుల వరమును కొనుటకు ప్రయత్నించిరి. 8:18-24 మారుమనస్సు పొంది ప్రార్థించమని చెప్పబడ్డాడు. | చెందారు. 2:41; 8:1<br>సౌలు దమస్కులో, అరేబియాలో యేసే క్రీస్తని మూడు సంవత్సరాలు బోధించినాడు (9:22; గలతీ 1:17,18).<br>తరువాత అతడు తార్సులో తన ఇంటికి పంపబడినాడు. 9:30<br>అతడు కిలికియ, సిరియలో బోధించినాడు. గలతీ. 1:21-23 |

| | |
|---|---|
| **యెరూషలేము వెలుపల పాలస్తీనాలో పేతురు పరిచర్య (9:32-35).** అతడు ఐనెయను స్వస్థపరిచి, లుద్దలోను షారోనులోను ప్రకటించినాడు. సంఘము క్రీస్తుతో కట్టబడినది 9:36-43. అతడు తబితాను మరణము నుండి లేపగా యొప్పేలో అనేకులు విశ్వసించినారు. | 11:1-8, పేతురు అన్యులను అంగీకరించుటకు, “యూదా అంతటనున్న అపొస్తలులను సహోదరులను” సిద్ధపరచినాడు. |
| 10:1-8. యేసుక్రీస్తు సంపూర్ణ సువార్తను పొందుటకు దేవుడు అన్యులలో నుండి మొదటగా కొర్నేలీ అతని ఇంటివారిని సిద్ధపరచినాడు. ఎఫెసీ., 2:11-13 చూడుము. దేవుని వార్తాహరుడు దూత. | 11:19-26. అంతియొకయలోని సంఘము. మొదట యూదులకే బోధింపబడి నది. |
| 10:9-16. అన్యులతో సహవసించుటకు దేవుడు పేతురును సిద్ధపరచినాడు. విషయమును చెప్పుటకు దేవుడు దర్శనమును ఉపయోగించినాడు. “దేవుడు పవిత్రము చేసిన వాటిని నీవు నిషిద్ధమైన వాటినిగా ఎంచవద్దు. | తరువాత తీరము ఆవల నుండి బోధకులు అన్యులకు బోధించినారు. |

| | |
|---|---|
| 10:17-26. కైసరయలోని కొర్నేలీ ఇంటికి పేతురును నడుపుటకు పరిశుద్ధాత్మ జోక్యము చేసుకొనినాడు.<br>మనము చూచే మొదటి దృశ్యము రోమా శతాధిపతి చేపలు పట్టేవాని కాళ్ళపై పడుట. "పేతురు నీవు లేచి నిలువుము, నేను కూడ నరుడనే" అన్నాడు. 10:26 | సౌలు, బర్నబా అంతియొ కయకు వచ్చినారు. ఒక సంవత్సరము బోధించి నారు.<br>అనేకులు క్రైస్తవులని పిలువబడ్డారు. |
| 10:27-48 "ప్రభువు నీకు ఆజ్ఞాపించిన వన్నియు వినుటకై ఇప్పుడు మేమందరము దేవుని యెదుట ఇక్కడ కూడి యున్నామని చెప్పెను" అప్పుడు పేతురు మాట్లాడినాడు.<br>**గమనిక:** పేతురు సందేశము పరిశుద్ధాత్మ ద్వారా యేసు క్రీస్తు నుండి వచ్చినది. అతడు రెవరెండ్ పేతురు గాని, పరిశుద్ధ వ్యక్తిగాని, కార్డినల్‌గాని, లేక పోపు గాని కాదు.<br>**సందేశము:**<br>**మొదటి విషయము:** "దేవుడు పక్షపాతికాడని నిజముగా గ్రహించియున్నాను. ప్రతి జనములోను ఆయనకు భయ పడి నీతిగా నడుచుకొను వానిని ఆయన అంగీకరిం చును" 34,35 వచనాలు.<br>**రెండవ విషయము:** "మీరెరుగుదురు" యేసు జీవిత ము, పరిచర్యను గూర్చి ప్రతి విషయము శ్రోతలకు తెలుసు. వారి నుండి మిగత కథను పేతురు ముగించి నాడు. యూదులు యేసును చంపిరి అయితే దేవుడు ఆయనను సజీవులకును మృతులకును న్యాయాధిపతిగా లేపి యున్నాడు.<br>కూడియున్నవారందరికి దేవుని అనుమతిని తెలియ జేయుటకు పరిశుద్ధాత్మ సన్నిధి తెలియపరచబడినది.<br>**మూడవ విషయము:** "వీరు బాప్తీస్మము పొందకుండ ఎవడైనను నీళ్ళకు ఆటంకము కలుగజేయగలడా?" 47 వచనము | 12:1-19. ఇప్పుడు సంఘమునకు శ్రమలు హేరోదు నుండి కలుగుచున్నవి.<br>అపొస్తలుడైన యాకోబు చంపబడ్డాడు.<br>పేతురు జైలులో పెట్ట బడ్డాడు. అతనిని విడిపిం చుటకు యేసు దేవ దూతను పంపాడు.<br>12:19-25<br>హేరోదు పురుగులు పడి చచ్చునట్లు అతనిని మొత్తుటకు యేసు దేవదూతను పంపాడు.<br>"దేవుని వాక్యము ప్రబలమై వ్యాపించు చుండెను." 12:24 |

## చర్చ కొరకైన ప్రశ్నలు

ఎ. ఈ చార్టునందలి మొదటి మూడు నిలువ వరుసలు పునఃపరిశీలన చేయు సమాచారము కొర్కైనది. బైబిల్ కథను చదువుటలో మనము సంతోషమును వెదుకుచున్నట్లయితే, అపొస్తలుల కార్యములు ఒక సాధారణ కథలా చదువబడ వచ్చును. కొంతమంది క్రైస్తవులు, అపొస్తలుల కార్యముల నుండి కొన్ని వాస్తవ ములను సమకూర్చుట ద్వారా సంఘమనగానేమో అనువారి ఆలోచనను సృష్టింప వెదకినారు. అయితే, మనకు సాక్ష్యమివ్వబడినట్లుగా, ఈ కథ యొక్క గమనశీల తలను బలపరచు శక్తులున్నవి. క్రింది క్రియను చేయుట ద్వారా మనము మన మనస్సులను సేద తీర్చవచ్చును, క్రీస్తు శరీరమునకు వేలకొలది అన్యులను జతచేయుటలో దేవుని క్లిష్ట పరిస్థితులను మనం అభినందించవచ్చును (ఎఫెసీ. 1:22,23).

1. రెండవ భాగము, రెండవ పాఠము “అపొస్తలుల కార్యములలోని ప్రయాణ ముల” ప్రకారము, యేసురాజుగా, యూదులకు మాత్రమే ఎన్ని సంవత్సర ములు సువార్తీకరణ గావించినాడు?
2. స్తెఫను యొక్క పరలోక దృశ్యము ప్రకారము, భౌతిక ఇశ్రాయేలును “వెదకి రక్షించు” కార్యక్రమ సమయములో యేసును, ఆయన తండ్రిని మనము ఎలా చూస్తాము?
3. యూదులు మరియు యూదా మత ప్రతిష్టులు సంఘములు ఆరాధనకు, సహవాసముగా కూడునప్పుడు మరియు సువార్తీకరణ చేయునప్పుడు వారు మాట్లాడగా మనము వినియున్న రెండు భాషలు వ్రాయుము.
4. యేసు పరలోకమునుండి నిర్మిస్తున్న సంఘమును నడిపించుటకు ఉపయోగిం చిన సమాచారమును వివరించుము.
5. ప్రతి సభ్యునితో తండ్రి, కుమారుల ప్రసన్నత ఉన్నదని వారెట్లు తెలిపినారు?
6. అబ్రాహాము, మోషే మరియు దావీదులకు దేవుడు తాను చేసిన వాగ్దానము లను నేరవేరుస్తూ ఉన్నాడు. ఇది యూదా క్రైస్తవుల మనస్సులు హృదయము లను ఎలా ప్రభావితము చేస్తుంది?
7. దేవుని పిల్లలుగా గుర్తింపు కోల్పోయిన ప్రజలను రక్షించు దేవుని గురులను సాతాను బలగాలు ఎప్పుడూ వ్యతిరేకిస్తూ ఉంటాయి. లూకా వృత్తాంతములో అతడు ఉపయోగించుకొను “పావులు” ఎవరు?
8. లూకా, యేసు సువార్తీకరణ అగు తన కథను ఇశ్రాయేలులోని యూదుల హద్దులలో మాత్రమే ఉంచినప్పటికి, ఇతర స్థలములలో సంఘములను నిర్మించు సాధ్యతలు ఏమిటి? ఒక స్థలము పేరు వ్రాయుము.
9. దేవుని కృప, ప్రేమ సంమృద్ధిగా తెలియజేయబడిన దానికి బదులు, ఇష్టపూర్వ కముగా పాపము చేయు పాపులు మరణ పాత్రులను ఆయన చట్టమునకు ఆయన ఎంత విశ్వాస పాత్రుడో సంఘము సాక్ష్యమిచ్చునట్లు దేవుడు ఎలా చేసినాడు? రోమా 1:32 చూడండి.

**బి. “మొదట యూదులకు” అను యేసు రెండవ పెద్ద సువార్తీకరణ ప్రయత్నము యూదయ, గలిలయ మరియు సమరయలో సంభవించినది.**

1. యెరూషలేములో పెద్ద సువార్తీకరణ కార్యక్రమములో పేతురు ప్రకటించిన తరువాత ఎక్కడికి వెళ్లినాడు?
2. వారు ఎదురుచూస్తున్న మెస్సీయకు ఆయన అపొస్తలుడని ప్రజలను నమ్మిం చుటకు అతడు చేసిన కొన్ని అద్భుతములు ఏవి?
3. యొప్పే అంతట వినబడిన గొప్ప కథ ఏమిటి?
4. అన్యులకు సువార్త ప్రకటించుట కొరకు యేసు పేతురును ఎలా సిద్ధపరు స్తున్నాడు?

**సి. అన్యుల కొరకు తెరవబడిన విశ్వాస ద్వారము.**

1. అన్యులకు సువార్త ప్రకటించు కార్యక్రమమును ప్రారంభించుటకు యేసు పేతురును సిద్ధపరచుచుండగా, ఆయన దేవుని రాజ్య సువార్తను గ్రహించు కుటుంబమును కూడా సిద్ధపరుస్తూ ఉన్నాడు. ఆ కుటుంబమును తెలు పుము.
2. “భూదిగంతముల వరకు” దేవుని రాజ్య సువార్తను తీసుకొనివెళ్ళుట కొరకు సిద్ధపరచుటలో దైవత్వము ద్వారా అద్భుతములు నెరవేర్చబడినప్పటికి, ప్రతి అన్యజనుని కొరకు “విశ్వాస ద్వారము తెరువబడుట”కు ఏ సహజ విషయము సంభవింపవలెను?
3. సంఘములో నూతన సభ్యత్వము కొరకు, పేతురు నడిపింపవలసిన నడిపింపు సూత్రము ఏది?
4. మొదటి అన్య క్రైస్తవుడుగా ఉండుటకు యేసు ఎన్నుకొనిన వ్యక్తిని వివరిం పుము.
5. పేతురును తన ఇంటికి ఆహ్వానించుటకు యేసు కొర్నేలీకి ఎలా బోధిం చినాడు?
6. అన్యజనుల గుంపునకు పేతురు మొదటి సందేశములో అతని తొలిపలుకుల ప్రకారము, కొర్నేలీ అతని కుటుంబము యేసు కథను అనుసరిస్తున్నారని ఎంత తేటగా కనిపిస్తుంది?
7. లూకా యొక్క అనేక స్వల్ప విషయముల వివరములకు సంబంధించి పైన చెప్పినవి అతని మరొక వృత్తాంతము; అవి వారి సంభాషణలో వరుస పరంపర. ఈ కార్యక్రమము

పూర్తిగా వికసించునట్లుగా, "అన్యులకు విశ్వాస ద్వారము తెరుచుట"కు ఎందుకు ఇది ప్రాముఖ్యమైయున్నది?

8. కొర్నేలీ ఇంటిలో పేతురు తన సందేశపు అసలు విషయములోనికి వచ్చియుండగా, దయచేసి అతని విషయముల వరుసను గమనించుము.

**దయచేసి ఖాళీలను పూరింపుము**

ఎ. "దేవుడు యేసుక్రీస్తు ద్వారా.........................................సువార్తను ప్రకటించి తన ప్రజలైన ఇశ్రాయేలుకు పంపించిన వర్తమానము మీరెరుగుదురు."

బి. "..................................శక్తితోను నజరేయుడైన యేసును దేవుడు ఎలా అభిషేకించినాడు?"

సి. "ఆయన మేలుచేయుచు.................................... చేత పీడింపబడిన వారినందరిని స్వస్థపరచుచు సంచారము చేసెను."

డి. తరగతిలో చర్చకొరకు ఈ విధముగా దయచేసి అంశమును అను సరించుము, నీవు క్రైస్తవుడవు కానట్లయితే, నీ సొంత అవగాహనను అనుసరించుము.

ఇ. "పేతురు ఈ మాటలు ఇంక చెప్పుచుండగా అతని బోధ విన్నవారందరి మీదికి ................................................దిగెను."

ఎఫ్.ఇది జరిగినప్పుడు సున్నతి పొందిన విశ్వాసులు ఎలా ప్రతిస్పందించి నారు?

జి. కూడియున్న యూదులు ఆశ్చర్యపడునట్లు కొర్నేలీ ఇంటివారు ఏమి చేయుట ప్రారంభించిరి?

హెచ్.ఈ సంగతితో కొర్నేలీ ఇంటివారు క్రైస్తవులు అయినట్లేనా? అనగా వారు తిరిగి జన్మించినారా?

ఐ. పరిశుద్ధాత్మ ప్రత్యక్షత తెలియజేయబడుటకు ఉద్దేశమేమై ఉంటుంది?

జె. "మనవలె పరిశుద్ధాత్మను పొందిన వీరు.........................పొందకుండ ఎవడైనను .............................. ఆటంకము చేయగలడా?" అని పేతురు అడిగినాడు.

కె. మరి కొన్ని రోజులు ఉండమని వారు పేతురును కోరినప్పుడు అతడు అంగీకరించినట్లయితే, ఏ అంశములు బోధించి ఉండేవాడు?

9. "అట్లయితే అన్యజనులకును దేవుడు జీవార్థమైన మారుమనస్సు దయచేసి యున్నాడని" యెరూషలేములోని యూదా సంఘసభ్యులను ఒప్పింపచేసిన దేమిటి అపొ. కార్య. 11:18?

10. యేసు అన్యులకు సువార్త ప్రకటించుట విస్తృతమవగా కేంద్ర స్థానము యెరూషలేము నుండి మార్చబడినది. క్రొత్త కేంద్రము ఎచ్చట ఉన్నది?

11. ఈ పట్టణములో నాయకత్వము పుచ్చుకొనిన ఇద్దరు క్రైస్తవులెవరు?

12. సంఘమునకు శ్రమను కలిగించుటకు క్రొత్తగా ఆధారమైన వారెవరు? అపొస్తలుల కార్యములు పండ్రెండవ అధ్యాయము చూడుము.